పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

## రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, పెన్ పవర్ అక్టోబర్ 31 : అనంతపురం జిల్లాలో నవంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిర్ లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు – 2025కు సంబంధించిన బెలూన్ ఎగురవేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 7, 8, 9 తేదీల్లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో జరుగుతుండగా, క్రీడలను విజయవంతం చేయాలన్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలకు సంబంధించి ఈరోజు బెలూన్ ను ఎగురవేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, సెక్రటరీ సోమశేఖర్, తహసీల్దార్ మోహన్ కుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోషియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ సంజీవరెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, రెవెన్యూ క్రెడిట్ సొసైటీ ట్రెజరర్ సంజీవరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ పట్టణంలో పర్యటించి మంత్రి పయ్యావుల కేశవ్





**అనంతపురం పెన్ పవర్, అక్టోబర్ 31 :** "ఇంటింటికి మంత్రి" కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉరవకొండ పట్టణంలో రాష్ట్ర ఆర్థిక& ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్, ఇందిరా నగర్, తదితర కాలనీలలో పర్యటించి నేరుగా ప్రజల ఇంటి వద్దకే వెళ్లి మహిళలు, ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో మరో 25 ఏళ్లు తాగునీటి సమస్య లేకుండా చేస్తామని, ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. పట్టణంలో 30 ఏళ్లు కిందటి పైప్ లైన్ లు ఉన్నామని, వాటిని మారుస్తామన్నారు. అవసరమైన డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. వర్షం వల్ల మగ్గం గుంతల్లో నీళ్లు వచ్చి ఉపాధి కోల్పోయామని పలువురు చేనేతలు తెలుపగా, వెంటనే ఫోన్ ద్వారా చేనేత జౌళి శాఖ ఎడితో మంత్రి మాట్లాడుతూ నష్టం నివేదికలను కలెక్టర్ కు పంపించాలని ఆదేశించారు. ఉరవకొండ పట్టణంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలనేది ప్రజలతో సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి

### జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్



**వైఎస్ఆర్ కడప పెన్ పవర్, అక్టోబర్ 31 :** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2023-27&2024- 29 ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరీకి సంబంధించి 24 ట్రాన్స్పోర్ట్ వాహనాల ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద రూ 2.75 కోట్లు రాయితీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలుపగా.. ట్రాన్స్పోర్ట్ వెహికలకు సంబంధించి తనిఖీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలకు వివిధ రాయితీల కింద రూ.67.62 లక్షల మేర రాయితీల మంజూరు ఆమోదం తెలిపారు.

**ఉద్యం రిజిస్ట్రేషన్ లపై 14 అవగాహన వర్క్ షాపులు :** ప్రభుత్వం అనేక ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వ్యాపార, పెట్టుబడి ధోరణిలో.. పారిశ్రామిక రంగం వైపు అవగాహన నిమిత్తం ఉద్యం" పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోందన్నారు. వ్యాపారాన్ని ప్రారంభించే ప్రతి ఒక్కరు ఉద్యం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని.. ప్రభుత్వం నుండి అందే అన్ని రకాల రాయితీలను పొందేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు ఉద్యం రిజిస్ట్రేషన్ లపై 14 వర్క్ షాపులు నిర్వహించడం తరువాయి 4లో..

## ప్రభుత్వ ఆసుపత్రిలో 17 నూతన కంప్యూటర్ల ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లి పెన్ పవర్ అక్టోబర్ 31 :** బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ నిధులు రూ. 12 లక్షలతో ఏర్పాటు చేసిన 17 కంప్యూటర్లు ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. రోగుల ఆన్లైన్ పేషెంట్ రిజిస్ట్రేషన్, ఇన్ పేషెంట్, డిశ్చార్జ్ వంటి రోగుల సమగ్ర సమాచారం నిర్వహణకు డిజిటలైజేషన్ ప్రక్రియ లో భాగంగా స్థానిక 100 పడకల ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 17 కంప్యూటర్లు, 5 ప్రింటర్లను నేడు ప్రారంభించిన మంత్రి. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడమే లక్ష్యంగా.. అన్ని విధాలుగా సహకరిస్తున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపిన వైద్యులు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వాసుపత్రులు ఎదగాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. బనగానపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లాలోనే నెంబర్ 1 గా నిలపాలని మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నాం. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తరహాలో బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నాం. స్థానికంగా రోగులకు సంబంధించిన పూర్తిస్థాయి మెడికల్ రికార్డును నిర్వహించాలనే ఉద్దేశంతో నూతనంగా కంప్యూటర్లు ఏర్పాటు చేశాం. ఒక్కసారి డిజిటలైజేషన్ చేస్తే రోగులకు సంబంధించిన సమగ్ర రిపోర్టులు ఆన్లైన్లో అందుబాటులో ఉంటాయి. భవిష్యత్తులో ఆయా రోగులు మళ్లీ ఆసుపత్రికి వస్తే వారి మెడికల్ రికార్డును ఆన్లైన్లో అందుబాటులో ఉండే వెసులుబాటు కల్పిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వైద్యరంగంలో టెక్నాలజీని వినియోగించి రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుంది. వైద్య పరీక్షలు, సర్జరీలు వంటి వాటికి సైతం జల్లా ప్రభుత్వాసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా మౌలిక సదుపాయాలు కల్పించాం. ఆస్పత్రిలో మరిన్ని ఆధునిక పరికరాల కోసం దాదాపు రూ. కోటి అవసరమవుతుంది. దీనికి సంబంధించి దాదాపు రూ. 50 లక్షలు తక్కువగా ఉన్న క్రమంలో.. డాక్టర్ల కోరిక మేరకు ఆ నిధులకు సంబంధించి నేనే బాధ్యత తీసుకుంటున్నాను రాబోయే 20 రోజుల్లో ఆ ఎక్విప్మెంట్ తీసుకురావడానికి కృషి చేస్తున్నాం అవన్నీ వస్తే కర్నూలు, నంద్యాలలో ప్రవేట్ ఆసుపత్రుల కంటే మెరుగైన అత్యాధునిక వైద్య పరికరాలు మన బనగానపల్లి తరువాయి 5లో..

## భరత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలి

### ఘనంగా "ఏక్తా దివస్" సర్ధార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి వేడుకలు : డిఆర్వో విశ్వేశ్వర నాయుడు





**వైయస్సార్ కడప కడప , అక్టోబర్ 31 :** భిన్నత్వంలో ఏకత్వం, సమైక్యత, సౌభ్రాతృత్వాలకు ప్రతీకగా వెలుగొందుతున్న.. మన భరత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపునిస్తూ.. అదే "ఏక్తా దివస్" ముఖ్య ఉద్దేశ్యమని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. సర్ధార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకుని.. శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో.. రాష్ట్రీయ "ఏక్తా దివస్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా...డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కలెక్టరేట్ అధికారులతో కలిసి సర్ధార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్వో విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ.. భారతదేశపు "ఉక్కు మనిషి"గా ప్రపంచ దేశాలకు స్ఫూర్తిని ఇచ్చిన.. సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జయంతి రోజును.. భారత ప్రభుత్వం "ఏక్తా దివస్" గా పరిగణించి ఆయనను స్మరించుకోవడం అభినందనీయం అన్నారు. 1875, అక్టోబరు 31న గుజరాత్‌లోని నాడియార్‌లో జవేరిభాయ్, లాడ్ భాయి దంపతులకు జన్మించిన సర్దార్.. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడిగానే కాకుండా.. స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేశారన్నారు. ఇంగ్లాండులో బారిష్టరు తరువాయి 4లో..

## భారత ఐక్యత శిల్పి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు స్ఫూర్తిదాయకం

### – ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల బృందం



**మైదుకూరు, పెన్ పవర్ అక్టోబర్ 31 :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరులో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో భారత ఐక్యత శిల్పి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ అధ్యక్షత వహించగా, చరిత్ర విభాగం అధ్యాపకులు డా. పి. రామేశ్వర్ రెడ్డి ప్రధాన వక్తగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి.వి. కృష్ణారెడ్డి సమన్వయం చేశారు. కార్యక్రమం ప్రారంభంలో వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పుష్పమాలతో అలంకరించి, ఘన నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో కలసి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించబడింది. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ మాట్లాడుతూ "సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ సమైక్యతకు అచంచలమైన పునాది వేశారు.

స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని 526కు పైగా చిన్న చిన్న రాజ్యాలను భారతదేశంలో విలీనం చేయడంలో ఆయన చూపిన ధైర్యం, నాయకత్వం దేశ చరిత్రలో విశిష్ట స్థానం పొందింది" అని అన్నారు. చరిత్ర అధ్యాపకులు డా. పి. రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "స్వాతంత్రం సాధించిన తొలి రోజులలో భారతదేశం ఎదుర్కొన్న ప్రధాన సవాళ్లలో రాజ్యాల విలీనం అత్యంత కీలకమైనది. పటేల్ తెలివితేటలు, దౌత్య నైపుణ్యం వల్లే దేశ సమైక్యత సాధ్యమైంది" అని వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ ం "సర్దార్ పటేల్ జీవితం విద్యార్థులకు ఆదర్శం. ఐకమత్యం, సహకారం, కుటుంబ విలువలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని" తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి సేవలను స్మరించి ఘన నివాళులర్పించారు.

## రచ్చబండ కార్యక్రమం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

### – మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష



**కడప పెన్ పవర్ అక్టోబర్ 31 :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ మరియు వైఎస్ఆర్సీపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం మరియు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష , సౌత్ జోన్ మండల అధ్యక్షుడు ఐస్ క్రీం రవి , సౌత్ జోన్ అబ్జర్వర్ దాసరి శివప్రసాద్ , 19వ డివిజన్ కార్పొరేటర్ శిరీష లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు కడప నగరంలోని 19వ డివిజన్ ఎర్రముక్కపల్లి చౌడేశ్వరి దేవి గుడి నందు నిర్వహించిన కార్యక్రమానికి మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్.బి.అంజాద్ భాష పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంజాద్ భాష మాట్లాడుతూ... మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ గురించి ప్రజలలో చైతన్యం తెచ్చే విధంగా తీసుకువెళ్లాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గం లోని అన్ని డివిజన్లో సంతకాల సేకరణ కార్యక్రమం నాయకులు కార్యకర్తలు చక్కగా నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు అభిమానులు, డివిజన్ లోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి మద్దతుగా తరువాయి 4లో..

## పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

### – హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బిందు మాధవరెడ్డి



**కడప పెన్ పవర్ అక్టోబర్ 31 :** విద్యార్థి దశలో పరిశోధనల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అనిమల్ బయాలజీ శాఖ ప్రొఫెసర్ బిందు మాధవ రెడ్డి అన్నారు. ఆయన యోగి వేమన విశ్వవిద్యాలయంలో శుక్రవారం స్కాలర్లకు విద్యార్థులకు "డయాబెటిస్, క్యాన్సర్‌లో శక్తి సమతుల్యత(ఎనర్జీ హోమియోస్టాసిస్ ఇన్ డయాబెటిస్ అండ్ క్యాన్సర్)" అనే అంశంపై అతిథి ఉపన్యాసం ఇచ్చారు. క్యాన్సర్ డయాబెటిస్ పై ప్రస్తుతం జరుగుతున్న పరిశోధనలు గురించి అవగాహన కల్పించారు.

ఈ రెండు రంగాలలో జరుగుతున్న పరిశోధనలు, యువ పరిశోధకుల భాగస్వామ్యం గురించి ప్రస్తావించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుంచి వచ్చిన మరో ప్రొఫెసర్ రాజమోహన్ రాయ్ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలంటే ఎలాంటి ఆలోచన విధానాలు ఉండాలి, లక్షణాల ను అలవర్చుకోవాలో అవగాహన కల్పించారు. విద్యార్థుల సందేహ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆచార్య బిందు మాధవరెడ్డిని, ప్రొ రాజమోహన్ రాయ్ లను విశ్వవిద్యాలయం తరఫున సత్కరించారు.

## సర్ధార్ వల్లభాయ్ పటేల్ జీవితం ఆదర్శనీయం

### – వైవీయూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్





**కడప పెన్ పవర్ అక్టోబర్ 31 :** సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢమైన నాయకత్వ పరిపాలన నైపుణ్యం మనకందరికీ ఆదర్శనీయమని యోగి వేమన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం యోగి వేమన విశ్వవిద్యాలయ లో "రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలు" శుక్రవారం నిర్వహించారు. తొలుత ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, రిజిస్ట్రార్ ప్రొ పద్మ, ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాస్, పెండ్లిమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ చల్లని దొర మరియు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ కలిసి సర్ధార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటం వద్ద పూలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఏక్తాదివస్ ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ పరిపాలన భవనం నుంచి మొదలై కడప పులివెందుల రోడ్డులోని ప్రధాన రహదారి మీదుగా సైన్స్ బ్లాక్ మీదుగా తిరిగి పరిపాలన భవనం చేరుకుంది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం పొందిన తర్వాత దేశంలో 560 కంటే ఎక్కువ రాజ్యాలు ఉండేవి ఒక్కటిగా కలిపి ఏకీకృత భారతదేశంగా మార్చిన ఘనత పటేల్ దక్కుతుందన్నారు. అందువల్లనే ఆయనకు ఉక్కు మనిషి అని బిరుదు వచ్చిందని తెలిపారు. భారతదేశంలో ఎక్కువ శాతం తరువాయి 4లో..

**LOST OF PASSPORT**

I AM **THURAKA VENKATA NARASIMHA**, S/O. THURAKA NARASIMHULU, # 3/304, SRIRAM NAGAR COLONY, CHINNACHOWK, YSR KADAPA (DT), A.P., I HAVE LOST MY **PASSPOT NO. R0629067** ISSUED ON 05-06-2017 BY REGIONAL PASSPORT OFFICE VIJAYAWADA VALID UP TO 04-06-2027. THE SAID PASSPORT WAS **LOST BY ME ON 08-10-2025** WHILE I WAS GOING TO GET A XEOX COPY AT RAMANJANEYAPURAM, KADAPA. INSPITE OF MY BEST EFFORTS, I AM UNABLE TO TRACE IT OUT AND IT IS LOST BEYOND RECOVERY. IN CASE ANY BODY FOUND PLEASE INFORM. **CELL : 7981249753.**


## కడపలో పైలెట్ ప్రాజెక్ట్‌గా సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్



**వైఎస్ఆర్ కడప, పెన్ పవర్ అక్టోబర్31 :** జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలవుతున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి డిసెంబర్ మొదటి వారం నాటికి అన్ని మండలాలలో అందుబాటు లోకి వచ్చేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని బోర్డు రూమ్ నందు సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణాల పురోగతి పై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు చేపట్టామని, ఇప్పటికే జిల్లాలో కడప నగరంలో స్మార్ట్ కిచెన్ మరియు సికె దిన్నె స్మార్ట్ కిచెన్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని ఈ స్మార్ట్ కిచెన్లు రాష్ట్రానికి ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. ఇదే స్ఫూర్తితోనే జిల్లాలో నూతనంగా స్మార్ట్ కిచెన్లు అన్ని మండలాల్లో ఏర్పాటుకు సంబంధించి 33 స్మార్ట్ కిచెన్‌ల ఏర్పాటు లో 23 స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు వివిధ దశల్లో ఉన్నాయని, మిగిలిన 10 స్మార్ట్ కిచెన్ల నిర్మాణ ప్రక్రియను కూడా త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో స్థల కేటాయింపు, ఇసుక, కంకర సంబంధించి సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని సంబంధిత ఆర్డిఓలను ఆదేశించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం అందిస్తున్న పాఠశాలల్లో వంద శాతం మంది విద్యార్థులు పాఠశాలలోనే డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకం ద్వారా అందించే భోజనాన్ని తింటున్నదీ, లేనిది అందులో నాణ్యత విషయమై వారి తల్లితండ్రుల నుండి ర్యాండంగా అభిప్రాయాలను సేకరించాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా కూరగాయల కొనుగోలు సంబంధిత అంశాల పై డిఆర్డిఏ అధికారులు ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ హజరతయ్య, డిఇఓ శంషుద్దిన్, స్మార్ట్ కిచెన్ల పర్యవేక్షకులు జోయల్ విజయకుమార్,డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,సమగ్ర శిక్ష ఏపిసి నిత్యానంద రాజు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణకు విశేష జనవాహిని

**– యువజన అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్ రెడ్డి**





**కమలాపురం పెన్ పవర్ అక్టోబర్ 31 :** కమలాపురం యువజన విభాగ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చింతకొమ్మదిన్నె మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి మరియు కమలాపురం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్మవారి పల్లి పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వైయస్సార్సీపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ నరేన్ రామంజుల రెడ్డి గారి సూచనల మేరకు కమ్మవారి పల్ల పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభం కూటమి ప్రభుత్వంనిర్ణయం తీసుకున్న మెడికల్ కాలేజీలప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పి పీ పి ఆలోచనను ప్రభుత్వం ఉపసంహరించుకునే వరకు వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుందని ఇది ఇంతటితో ఆగదని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి సుబ్బిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఎంపీటీసీవెంకట్ రెడ్డి నాగేందర్ రెడ్డి కమల్ విశ్వనాథరెడ్డి విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి రాఘవరెడ్డి రమణారెడ్డి.

## నియామకాల్లో నిబంధనల ఉల్లంఘన ఉండడానికి వీలు లేదు

**– ఐసిడిఎస్ శాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**






**అనంతపురం పెన్ పవర్, అక్టోబర్ 31 :** నియామకాల్లో నిబంధనల ఉల్లంఘన ఉండడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్)పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐసిడిఎస్‌లో ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. ఐసిడిఎస్ పరిధిలో జిల్లాలో వర్కర్లు 36, హెల్పర్లు 68 మంది కలిపి మొత్తం 104 పోస్టులకు సంబంధించి ఖాళీలను భర్తీ చేయాలని, ఈ విషయమై రోస్టర్లు సక్రమంగా పెట్టి వచ్చే మూడు, నాలుగు రోజుల్లో ఫైల్ సర్క్యులేట్ చేయాలన్నారు. వర్కర్లు, హెల్పర్ల నియామకంలో నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చర్యలు తీసుకుంటామని, నియామకాల్లో నిబంధనల ఉల్లంఘన ఉండడానికి వీలులేదని, రిజర్వేషన్ ఉంటే సరిగా చూసుకోవాలని, వివరాలను జిల్లా వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. చిన్నారుల నమోదు (ఎన్రోల్మెంట్) కు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిజికల్ డేటాకు, ఆన్లైన్ డేటాకు తేడా ఉండరాదన్నారు. జిల్లాలో అండర్ వైట్ కు సంబంధించి సివియర్ కేటగిరీలో 5,000 మంది పిల్లలు ఉన్నారని, సూపర్వైజర్లు ప్రతినెల సివియర్ కండిషన్లో ఉన్న కేసులను మానిటర్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సూపర్వైజర్లు బాగా పనిచేస్తే ఐసిడిఎస్ శాఖ బాగుంటుందని, ఈ వ్యవస్థలో సూపర్వైజర్లు చాలా ముఖ్యమని, వారు గట్టిగా పని చేస్తే రాబోయే ఆరు నుంచి తొమ్మిది నెలల కాలంలో సివియర్ కేటగిరిలో పిల్లలు లేకుండా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి సివియర్ కేటగిరీలో ఉన్న పిల్లవాళ్ళను కేటగిరి నుంచి బయటకు తీసుకురావాలన్నారు. పిల్లల ఎత్తు, బరువు ఆన్లైన్ లో ఖచ్చితంగా నమోదు చేయాలని, అందులో కొలతలు మారడానికి వీలులేదని, ఈ విషయంలో తప్పు దొరికితే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడమన్నారు. ఆన్లైన్లో పిల్లల ఎత్తు, బరువు ఖచ్చితంగా నమోదు చేసేలా క్షేత్రస్థాయి వారికి శిక్షణ ఇవ్వాలని, ఈ విషయమై ఐసిడిఎస్ పిడి తనిఖీలు చేయాలన్నారు. సివియర్ కేటగిరీ కేసులు జిల్లాలో ఉండడానికి వీలు లేదని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రతినెల అన్ని రకాల సరుకులను సమయానికి సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిపిఓ మంజునాథ్, డిస్టిక్ మిషన్ వాత్సల్య& మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, సూపర్వైజర్లు, సిడిపివోలు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య ప్రాజెక్టు పరిస్థితి ఇంతేనా?



**అన్నమయ్య పెన్ పవర్ అక్టోబర్ 31 :** అన్నమయ్య సాగునీటి ప్రాజెక్టు రాజంపేట ,కోడూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సాగునీటిని ,త్రాగునీటిని అందించే ప్రధానమైన ప్రాజెక్టు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది. 2.2 0 టిఎంసిల సామర్థ్యంతో 2001 నాటికి ఐదు గేట్లతో అన్నమయ్య ప్రాజెక్టు పూర్తయింది. కానీ దురదృష్టవశాత్తు వైకాపా ప్రభుత్వ నిర్వహణ లోపం వల్ల, ఆకస్మిక వరదల వల్ల 2021 నవంబర్ 19న ప్రాజెక్టు తెగిపోయింది. నీటి ప్రవాహములో అనేక గ్రామాలు కొట్టుకుపోయాయి .40 మంది దాకా మృత్యువాత పడ్డారు. కొన్ని వేల మంది నిరాశ్రయులయ్యారు. ఇంతవరకు పునరావాస కార్యక్రమాలు గాని ప్రాజెక్టును పునరుద్ధరించే కార్యక్రమాలు గాని చేపట్టకపోవడం శోచనీయం. వైకాపాలనలోరూ 787.77కోట్లతో 14 గేట్లతో నిర్మించేటందుకు టెండర్లు పిలవడం జరిగింది. రాఘవ కన్స్ట్రక్షన్స్ కంపెనీ టెండర్ దక్కించుకుంది .కానీ పనులు ప్రారంభించలేదు .ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ టెండర్ను రద్దు చేసింది .కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ఉంది .అధికారంలోకి వచ్చి 16 నెలలైనా అతిగతి లేదు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు మీద దృష్టి సారించి త్వరిత గతిన పూర్తి చేయాలని తులసి రెడ్డి ,భాస్కర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పూల భాస్కర్ తో పాటు పిసిసి సభ్యులు అత్తింజేరి శ్రీనాథ్ ,ఒంటిమిట్ట మండలాధ్యక్షులు గంటా గురవయ్య ,నందలూరు మండలాధ్యక్షులు రమేష్ ,రాజంపేట మండలాధ్యక్షులు తణుకు మహదేవయ్య ,అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, చిన్నకోట్ల నాగరాజు, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై అన్నమయ్య పోలీసుల ఉక్కుపాదం..!!





**రాయచోటి, పెన్ పవర్ అక్టోబర్ 31 :** మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో దాదాపు రూ. 6,30,000/- విలువ చేసే 21 కేజీల 815 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో జాఫర్ అలీ తో కలిపి మొత్తం ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రెండు మోటార్ సైకిళ్లు మరియు మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.వీరి లో ఇద్దరు పై ఒక్కరి మీద రెండు కేసులు ఇంకొకరు పై మూడు గంజాయి కేసులు మదనపల్లి తాలూకా P.S. Cr.No.284/2025 U/Sec.20(b)(ii)(B), 20(b)(ii)(C) of the Narcotic Drugs and Psychotropic Substances Act, 1985 కింద కేసు నమోదు చేయబడింది.ఈ అక్రమ రవాణాలో భాగస్వామి అయిన నాల్గవ వ్యక్తి, పోలీసుల కన్నుగప్పి పారిపోయాడు.పట్టుబడిన నిందితులు ఓ ముఖ్య వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి, మదనపల్లె పరిసర ప్రాంతాల్లోని కొందరు వ్యక్తులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది.ఈ కేసులో మిగిలిన ముద్దాయిలను త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్పీ తెలిపారు. అన్నమయ్య జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చే లక్ష్యంతో, గత వారం రోజులుగా మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు విస్తృత ఆపరేషన్ నిర్వహించారు.మదనపల్లి II టౌన్, వన్ టౌన్, మరియు పి.టి.ఎం. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి విక్రయిస్తున్న మరో ఏడుగురు నిందితులను అరెస్టు చేశాము. గడిచిన వారం రోజుల్లో మొత్తం 10 మంది నిందితులను అరెస్టు చేసి,వారి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నారని గత వారం రోజుల్లో 27 కిలోలు 815 గ్రాములు (దాదాపు రూ. 8,10,000/- విలువ) 5 మోటార్ సైకిళ్లు/స్కూటర్లు (దాదాపు రూ. 4,00,000/- విలువ), 9 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని అరెస్టు చేసిన 10 మందిలో ఒకరు అంతర్రాష్ట్ర సరఫరాదారు, ముగ్గురు ప్రధాన ముఠా నాయకులు (కింగ్‌పిన్లు) మరియు ఆరుగురు చిల్లర విక్రేతలు (పేడ్లర్లు) ఉన్నారని నిందితులను అరెస్ట్ ప్రయత్నంలో కీలక పాత్ర పోషించిన మదనపల్లి డిఎస్పీ ఎస్ మహేంద్ర, తాలూకా సిఐ కళా వెంకటరమణ, ఎస్ఐ లు, అన్సర్, రహీం, దిలీప్, పోలీసు సిబ్బంది. వెంకటేష్, పురుషోత్తం, చక్రి, రమణ, సురేష్, భద్ర, లక్ష్మీనారాయణ, రవి నాయక్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# తప్పిపోయిన బాలికల కేసు సుఖాంతం





**అన్నమయ్య, పెన్ పవర్ అక్టోబర్ 31 :** అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో 12 ప్రత్యేక బృందాల శ్రమ ఫలించింది. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరాజ్ కునుబిల్లి ఐపీస్, మీడియా కు పత్రిక ప్రకటన లో తెలిపిన వివరాలు ఏమనగా..... గాలివీడు మండలం, అరవీడు గ్రామానికి చెందిన ఇద్దరు ఎనిమిదో తరగతి బాలికలు (జాస్మిన్, జుబేదా) గురువారం తప్పిపోయిన కేషును జిల్లా పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. చేపట్టిన విస్తృత గాలింపు చర్యలతో ఈ కేసు సుఖాంతమైందన్నారు. ఇద్దరు బాలికల ఆచూకీ కోసం వెంటనే 12 బృందాలను ఏర్పాటు చేసి, గాలింపు చర్యలను ముమ్మరం చేశామన్నారు. సాంకేతిక పరిజ్ఞా నాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని, బృందాలు గాలింపు జరిపాయని, ఇందులో భాగంగా సీసీటీవీ ఫుటేజీల పరిశీలన, కాల్ డేటా రికార్డుల (సీడీర్) విశ్లేషణ, టవర్ డంప్ విశ్లేషణ వంటి పద్ధతులను వినియోగించమన్నారు.

పోలీసుల సమష్టి కృషి మరియు పటిష్ట నిఘా ఫలితంగా, తప్పిపోయిన బాలికలను నెల్లూరు జిల్లాలోని కసుమూరు దర్గా వద్ద గుర్తించడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లా, వెంకటాచలం సత్రం పోలీసుల సహకారంతో బాలికలను సురక్షితంగా అదుపులోకి తీసుకున్నం ‸న్నారు. ఇద్దరు బాలికలు ప్రస్తుతం నెల్లూరు పట్టణంలోని వన్ స్టాప్ సెంటర్ నందు తాత్కాలికంగా సురక్షితంగా ఉంచడమైనదన్నారు. నేడు గాలివీడు ఎస్సై రామకృష్ణ మరియు మహిళా పిఎస్ఐ సుస్మిత ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందం బాలికలను జిల్లాకు తీసుకురావడానికి నెల్లూరు బయలుదేరింద న్నారు. తదుపరి పోలీస్ అధికారులు బాలికలతో మరియు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, బాలికలు ఇంటి నుండి వెళ్ళడానికి గల కారణాలను తెలుసుకుని, తగిన కౌన్సెలింగ్ ఇచ్చిన అనంతరం వారి తల్లిదండ్రులకు అప్పగిస్థామన్నారు. ప్రియమైన తల్లిదండ్రులారా, మీ బిడ్డల భద్రతకు, సురక్షితత్వానికి అన్నమయ్య జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటమన్నారు. ఈ విషయంలో పోలీసులు చూపిన అంకితభావం అభినందనీయం. మీకు నేను చేసే విజ్ఞప్తి ఒక్కటే.. మీ పిల్లలతో స్నేహంగా ఉండండి, మీ పిల్లలు ఏం చేస్తున్నారు, ఎక్కడ తిరుగుతున్నారు, ఎవరితో ఉంటున్నారు అనే విషయాలపై నిశితంగా గమనించండి. వారితో ఎక్కువ సమయం గడపండి. పిల్లలు ఒత్తిడికి గురైనప్పుడు లేదా ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నప్పుడు, ఏమాత్రం భయం లేకుండా మీతో చెప్పుకునే వాతావరణాన్ని ఇంట్లో కల్పించండి. మీ పిల్లలు తప్పిపోయినట్లు అనుమానం వస్తే, దయచేసి ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయకుండా, వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112 కు కాల్ చేసి సమాచారం ఇవ్వండి. ప్రతి బిడ్డ సురక్షితంగా ఉండటమే మా లక్ష్యం. తల్లిదండ్రులు, పోలీసులు సమన్వయంతో పనిచేస్తే ఇలాంటి సంఘటనలను నివారించవచ్చ న్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ పంపిణీ




**తిరుపతి, పెన్ పవర్ అక్టోబర్ 31 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు నవంబర్ 1వ తేది శనివారం రోజు పంపిణీ పై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 6.30 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశిస్తూ డిఎల్డిఓలు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీఓ లు మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు. ఎట్టి పరిస్థితి లోనూ ఉదయం 7 గంటలకు 100 శాతం సిబ్బంది పింఛన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు.

పునః పరిశీలనలో అనర్హులుగా గుర్తించిన పింఛను దారులు, అప్పీలు చేసుకోని వారికి కూడా ఈనెల పింఛను ప్రభుత్వం మంజూరు చేసిందని, కనుక వారికి కూడా సచివాలయం సిబ్బంది పింఛను పంపిణీ చేయాలని కలెక్టర్ గారు తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ పనితీరుపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా డిఆర్డిఏ పీడీ శోభన్ బాబు, మున్సిపల్ అధికారులు, ఎంపీడీఓ లు, పంచాయతీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో అధికారులు లబ్ధిదారులతో స్నేహపూర్వకంగా మెలగాలని, ఎటువంటి అనుచిత ప్రవర్తనతో వారిని ఇబ్బందులకు గురి చేయరాదని అధికారులకు సూచించారు. ఎవరైనా లబ్ధిదారుల పట్ల ఇబ్బంది కలిగేలా దురుసుగా ప్రవర్తిస్తే అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి నెల ఒకటవ తారీఖున ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ఇంటి వద్ద పెన్షన్ అందేలా చూడడం మనందరి బాధ్యత అని అన్నారు. ఇది మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అత్యంత ప్రతిష్టాత్మకమైన పథకం కావున గౌరవ ఎమ్మెల్యేలతో పాటు ప్రజా ప్రతినిధులు, మంత్రులు, సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటారు కనుక అవినీతి రహితంగా అమలయ్యేలా, సాఫల్యవంతంగా పెన్షన్ పంపిణీ జరిగేలా అందరు సచివాలయం సిబ్బంది, అధికారులు తమ బాధ్యతగా భావించి, ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ఆదర్శనీయం



**(3వ పేజీ తరువాయి)** యువత ఉందని అందరూ ఐక్యతతో ఉంటూ బలమైన భారతావని గా చాటాలన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ చల్లని దొర మాట్లాడుతూ యువత ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అతి వేగంగా వాహనాలు నడపవద్దన్నారు. తలకు హెల్మెట్ ధరించాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేపించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో దృష్ట్యా, బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ జీవోలు, విద్యార్థులు, స్కాలర్లు పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి

**(3వ పేజీ తరువాయి)** జరిగిందన్నారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్‌కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఏం శ్రీనివాసమూర్తి,లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధన, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ చిన్నా రావు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డిఆర్డిఏ వీడి రాజ్యలక్ష్మి ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు,డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, ఏపీఐఐసీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## భరత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలి

**(3వ పేజీ తరువాయి)** పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడైన సర్దార్.. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ నేతృత్వంలో కొనసాగిన స్వాతంత్ర్యోద్యమం లో పాలుపంచుకున్నారన్నారు.బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం సర్దార్ అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టారన్నారు. 1931లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించడంతో పాటు.. భారత రాజ్యాంగ రచనలో ప్రముఖ పాత్ర వహించారని, అందులో.. అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా కూడా వ్యవహరించారన్నారు. స్వాతంత్ర్యానంతరం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కేంద్రమంత్రిమండలిలో హెూంశాఖ మంత్రి గానూ, ఉప ప్రధానమంత్రి గానూ బాధ్యతలను నిర్వహించారని.. ఆయన సేవలు యావత్ ప్రపంచానికే స్ఫూర్తినిచ్చాయన్నారు. భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించేలా.. గుజరాత్‌లోని నర్మదా నదీ తీరంలోని సాధు బెట్ అనే చిన్న దీవిలో.. 2018 అక్టోబరు 31న ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఆయన విగ్రహాన్ని భారత ప్రభుత్వం ఆవిష్కరించిందన్నారు. ఈ విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' (ఏకత్వ చిహ్నము) అని నామకరణం చేశారన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ యావత్ ప్రపంచానికే స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో ముందుగా "దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవు తానని, అంతేగాక ఈ సందేశాన్ని తోటివారందరి లో విస్తరింపచేయడానికి గట్టిగా కృషిచేస్తానని" సభకు హాజరైన వారందరి చేత డిఆర్ఓ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి స్టెప్ సీఈవో విజయ్ కుమార్ మెప్మా పిడి కిరణ్ కుమార్, కలెక్టరేట్ లోని సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### రచ్చబండ కార్యక్రమం మెడికల్ కాలేజీల

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**(3వ పేజీ తరువాయి)** సంతకాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించారు. ప్రజా వైద్య సదుపాయాల రక్షణ కోసం ప్రతి సంతకం ప్రజా హక్కుల కోసం ఒక బలమైన స్వరం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోల్ దాస్ కృష్ణమూర్తి, సుధాకర్,కార్పొరేటర్ సుబ్బరాయుడు,జిల్లా కార్యదర్శి మునిశేఖర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మరియు అబ్జర్వర్ టిపి.వెంకట్ సుబ్బమ్మ, భాస్కర్ రావు, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్, నాయకులు రమణ యాదవ్, డాక్టర్ చంద్రమౌళి, షంషీర్, రహీం,అర్జున్ రావు, మురళి, నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి**





**కర్నూలు, పెన్ పవర్ అక్టోబర్, 31 :** ఎన్టీఆర్ అన్న క్యాంటీన్‌ల ద్వారా రుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోని అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనం చేస్తున్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. భోజనం నాణ్యత, రుచి, పరిమాణం, సర్వింగ్ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. గత వారం భోజనం కొంచెం కారంగా ఉండాలని ప్రజలు సూచించడంతో, ఆ మేరకు భోజనం అందించేందుకు చర్యలు తీసుకు న్నామని, ఇప్పుడు రుచిలో మార్పు వచ్చిందా అని ప్రశ్నించారు. ప్రజలు సానుకూలంగా స్పందించి, భోజనం రుచికరంగా ఉంది, నాణ్యత బాగుంది అని తెలిపారు. భోజనం తక్కువ కాకుండా ప్రతి ఒక్కరికీ సరిపడే విధంగా అందించాలని కలెక్టర్ సూచించారు. రోజుకు ఎన్ని టోకెన్లు ఇస్తున్నారని కలెక్టర్ ఆరా తీశారు. మధ్యాహ్నం సుమారు 650 టోకెన్లు అందిస్తున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి టోకెన్ల సంఖ్యను పెంచే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, భోజన ప్రాంగణం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో 17 నూతన కంప్యూటర్ల ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**(3వ పేజీ తరువాయి)** ఏరియా ఆసుపత్రిలో అందుబాటులో ఉంటాయి. ప్రజలు కూడా ప్రభుత్వం అందిస్తున్న అత్యాధునిక, మెరుగైన సేవలను సద్వినియోగం చేసుకోవాలి. అదే సమయంలో బనగానపల్లెలో 18 మంది డాక్టర్లు నిత్యం అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు. స్థానికంగా డాక్టర్లు సైతం సానుకూల దృక్పథంతో పనిచేయడం మన ఆసుపత్రి విషయంలో సానుకూల అంశం.

## డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కోసం బైక్ ర్యాలీ




కర్నూలు పెన్ పవర్ అక్టోబర్ 31 : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ది మరియు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ట్రాఫిక్ రూల్స్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్, మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ కర్నూలు జిల్లా కోర్టు నందు గల న్యాయ సేవ సదన్ నుండి కొండారెడ్డి బురుజు వరకు కొనసాగించారు. జిల్లా జడ్జి గారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని కోరారు, తాగి వాహనం నడపడం వలన యాక్సిడెంట్ కు గురైతే తాను మరణించడమే కాక మిగతా వారి జీవితాలను కూడా నాశనం చేసినట్లు అవుతుంది అని తెలిపారు. మాదక ద్రవ్యాలను తీసుకోవడం వలన జీవితాలు నాశనమవుతాయని తెలిపారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదం లో ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి అని తెలిపారు. ప్రజలలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై,ట్రాఫిక్ రూల్స్ పై, మాదక ద్రావ్యా ల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కలిగించడానికి ఈ బైక్ ర్యాలీ ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీ లో కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, మొదటి అద నపు జిల్లా జడ్జి వి. లక్ష్మీరాజ్యం, సివిల్ కోర్టు జడ్జి ఎం.శోభారాణి, జూనియర్ సివిల్ జడ్జిలు సరోజినమ్మ, అనూష, కర్నూలు రీజనల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ భరత్ చవాన్, కర్నూలు ఆర్టీసీ డిపో మేనేజర్ సుధారాణి, కర్నూల్ టౌన్ డిఎస్పి బాబు ప్రసాద్, కర్నూల్ టౌన్ ట్రాఫిక్ సిఐ మన్సు రుద్దీన్, దిశా సిఐ రామానాయుడు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, ప్యారా లీగల్ వాలంటర్స్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## వేగంగా బైపాస్ రోడ్డు పనులు వేగవంతం చేయాలి



**చిత్తూరు పెన్ పవర్ అక్టోబర్ 31** : నగరపాలక పరిధిలో కట్టమంచి – సాంబయ్య కండ్రిగ బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ సాంబయ్య కండ్రిగ వద్ద రోడ్డు పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. రోడ్డుకి ఇరువైపుల కరెంట స్తంభాలను తొలగించాలని, రోడ్డు విస్తరణకు అనుగుణంగా ఆక్రమణల తొలగింపు పనులు వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులు వేగంగా చేపట్టాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీనగర్ కాలనీ వాసులు కలెక్టర్ ను కలిసి కాలనీలో కాలువలు నిర్మించాలని కోరారు. కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరగరాదు : టీనేజ్ ప్రెగ్నెన్సీలు రాకుండా చూసుకోవాలి




**అనంతపురం, పెన్ పవర్ అక్టోబర్ 31** : జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బాల్య వివాహ నిరోధక సమన్వయ కమిటీ/మిషన్ శక్తి జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు, మానభంగం, ఉమెన్ ట్రాఫికింగ్, గృహ హింస, వేధింపుల కేసులకు సంబంధించి వన్ స్టాప్ సెంటర్ (ఓఎస్సి), చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, (సిడబ్ల్యుసి), పోలీస్ వారు కలిసికట్టుగా పనిచేయాలని, అప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. పోలీస్ వారి వద్దకు వచ్చిన కేసులని వన్ స్టాప్ సెంటర్ వారికి తెలియాలని, వన్ స్టాప్ సెంటర్ వారు సిడబ్ల్యుసి వారికి తెలపాలని, వన్ స్టాప్ సెంటర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, పోలీస్ వారి రిపోర్టు ఒకే లాగా ఉండాలన్నారు.

బాల్య వివాహాలు, మానభంగం, ఉమెన్ ట్రాఫికింగ్, గృహ హింస, తదితర కేసులకు సంబంధించి ఎంత మంది బాధితులకు పరిహారం అందజేశారు, ఇంకా ఎంతమందికి ఇవ్వలేదు అనేది చూసుకుని, బాధితులకు పరిహారం అందించేందుకు అవసరమైన ప్రొసీడింగ్స్ ఇవ్వాలని, ఇందులో ఎలాంటి పెండింగ్ ఉండడానికి వీలులేదని, సత్వరంగా బాధితులకు పరిహారం అందించేలా చూడాలన్నారు. బాల్య వివాహాలపై సచివాలయ వారిగా ఏఎన్ఎంలు, అంగన్వాడీ వర్కర్లకు అవగాహన కల్పించాలని, జిల్లా వ్యాప్తంగా అందరికీ శిక్షణ ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలపై అన్ని గ్రామాల్లో స్లోగన్స్, పెయింటింగ్స్ వేశారా అనేది ఫోటోగ్రాఫ్ ప్రూఫ్ తో వివరాలు అందించాలని జడ్పి అధికారులను ఆదేశించారు. ప్రతినెల నిర్వహించే గ్రామ, మండల, జిల్లా సమాఖ్య సమావేశాల్లో బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ పై స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

టీనేజ్ ప్రెగ్నెన్సీలు రాకుండా చూసుకోవాలని, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో చైల్డ్ లైన్ నంబర్లు ప్రదర్శించాలన్నారు. పాఠశాలలో చదువుతున్న అమ్మాయిలు 10 రోజులపాటు పాఠశాలకు రాకపోతే అంగన్వాడీ వర్కర్లు, సూపర్ వైజర్లు వారి ఇంటికి వెళ్లి ఎందుకు రాలేదనేది తెలుసుకుని బాల్య వివాహం జరుగుతుందా అనేది ట్రాక్ చేయాలన్నారు. పాఠశాల హెడ్మాస్టర్ల ద్వారా పది రోజులపాటు చిన్నారులు పాఠశాలకు రాకపోతే మెయిల్ ద్వారా ఆ చిన్నారి పేరు, పాఠశాల, సచివాలయం, మండలం వివరాలు ఐసిడిఎస్ పిడికి వెళ్లేలా చూడాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి వివరాలు ఇవ్వాలన్నారు. అలా వచ్చిన వివరాల్లో ఒక్క బాల్య వివాహం జరిగినా చర్యలు తప్పవని, ఈ విషయమై అంగన్వాడీ వర్కర్లకు, సూపర్వైజర్లకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రతినెలా పిడి మానిటర్ చేయాలన్నారు. జిల్లాలో సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు 13 బాల్య వివాహాలు నమోదు కాగా, నమోదైన ప్రతి కేసులోనూ బైటండోవర్స్ చేయించాలని, 2 నుంచి 5 లక్షల వరకు జరిమానా వసూలు చేయించాలన్నారు. అన్ని కేసుల్లోనూ బైటండోవర్స్ జరగాలని, డిసిపిఓ దీనిని మానిటర్ చేయాలన్నారు. కింది స్థాయిలో అంగన్వాడి వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు బాగా పనిచేయాలని, బాల్య వివాహం, టీనేజ్ ప్రెగ్నెన్సీకి సంబంధించి ఎలాంటి కేసు నమోదైన వారికి మెమోలు జారీ చేయడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడెక్కడ బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు నమోదు అవుతున్నాయో అక్కడ విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా లీగల్ అథారిటీ సర్వీస్ సెక్రటరీ ఎన్. రాజశేఖర్, ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిపిఓ మంజునాథ్, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈవో వెంకటరమణ నాయక్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, డిస్టిక్ మిషన్ వాత్సల్య మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, రెడ్స్ సంస్థ భానుజా, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఆర్డిటి ఉద్యోగి ఆదినారాయణ, సూపర్వైజర్లు, సిడిపివోలు, తదితరులు పాల్గొన్నారు.

## నాపరాతి గనుల యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### – మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లి పెన్ పవర్ అక్టోబర్ 31** : కొలిమిగుండ్లలోని బెలూమ్ గుహల సమీపంలో నాపరాతి గనుల యజమానులతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమావేశం. ఈ సందర్భంగా నాపరాతి గనుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చిన గనుల యజమానులు. నాపరాతి పరిశ్రమ రాయల్టీ వసూళ్లు ప్రైవేట్ సంస్థకు అప్పగించడంపై ఆందోళన వ్యక్తం చేసిన నాపరాతి పరిశ్రమ యజమానులు. నాపరాతి పరిశ్రమపై పరోక్షంగా, ప్రత్యక్షంగా వేల మంది కార్మికులు ఆధారపడి పనిచేస్తున్న క్రమంలో వారి సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తాం. నాపరాతి పరిశ్రమ సమస్యలను పరిష్కరించి తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తాం. గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి నాపరాతి పరిశ్రమ సమస్యలను తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం తీసుకొస్తాం.





## రీ సర్వే, రెగ్యులరైజేషన్ జీవో : కలెక్టర్ సుమీత్



**చిత్తూరు, అక్టోబర్ 31** : విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి శుక్రవారం రీసర్వే, రెగ్యులరైజేషన్ జీవో, అన్ని ఆన్లైన్ దరఖాస్తులు, రీవేరిఫోయికేషన్, పారిశ్రామిక అభివృద్ధికి భూ సేకరణ, కేంద్ర సంస్థలకు స్థల సేకరణ, వంటి అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీసీఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష కు చిత్తూరు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సిసిఎల్ ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర ఉంచవలసిన భూమి కేటాయింపు ప్రతిపాదనల వివరాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు చిత్తూరు మండలం, మంగసముద్రం గ్రామంకేంద్రీయ విద్యాలయ స్థాపన కోసం 8.08 ఎకరాల భూమి (%ూఎ.చీశీ.167, 168/1ూ% మొదలైనవి) కేటాయింపుకు ప్రతిపాదన ఉంది. ఈ భూమి %ూఔ%వర్గంలో ఉంది. ఉచితంగా స్థల సేకరణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. %ూ×××జ –% చిత్తూరు జిల్లా, గుడుపల్లె–లింగపురం దిన్నె గ్రామంఇండస్ట్రియల్ పార్క్ స్థాపన కోసం 12.13 ఎకరాల భూమి (%ూఎ.చీశీ%.47/1, 48/1 మొదలైనవి)కేటాయించేందుకు ప్రతిపాదన ప్రభుత్వం ఆమోదించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిసిఎల్ సెక్షన్ సూపర్డెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ 150 ఏకతా పాదయాత్ర

### – జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్







**అనంతపురం, పెన్ పవర్ అక్టోబర్ 31 :** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మేరా యువభారత్ అనంతపురం, జిల్లా యంత్రాంగం, కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి సర్దార్ ఏ150 ఐక్యత మార్చ్ పాదయాత్రను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ రాజనీతిజ్ఞుడు, భారత తొలి హోమ్ మంత్రి, భారతదేశాన్ని ఉక్కు సంకల్పంతో ఐక్యం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా సర్దార్ ఏ150 ఐక్యత ర్యాలీని నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. సర్దార్ పటేల్ గారు భారతదేశ సివిల్ సర్వెంట్ల కోసం విశేష కృషి చేశారని, ఆయన మన భారతదేశానికి చేసిన కృషి సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. 565 సంస్థానాలను ఏకం చేసి భారతదేశం ముక్కలు కాకుండా ఐక్యంగా ఉండేలా కృషి చేశారన్నారు. సర్దార్ పటేల్ సూచించిన అడుగుజాడల్లో మన యువత పయనించి వికసిత్ భారత్ ఆత్మ నిర్భర్ భారత్ కోసం కృషిచేసి 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారతదేశాన్ని నిలపడంలో ప్రతి ఒక్క యువత కృషి చేయాలన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం భారతదేశం కనుక ప్రతి ఒక్క యువత దేశ భవిష్యత్తును తమ భుజస్కందాలపై వేసుకొని దేశభక్తి, మన దేశం మన గర్వం అనే నినాదంతో ప్రజలలో దేశభక్తిని కలిగించాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు మై భారత్ పోర్టల్ నందు రిజిస్టర్ చేసుకుని భారత ప్రభుత్వం ద్వారా జరిగే కార్యక్రమాలలో యువత ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. తదుపరి జెండా ఊపి సర్దార్ఏ 150 ఐక్యత ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ ర్యాలీలో దాదాపు 1000 మంది యువత పాల్గొని నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్, కోర్ట్ రోడ్డు మీదుగా తిరిగి ఆర్ట్స్ కాలేజ్ కు జాతీయ నినాదాలతో ర్యాలీగా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జ్ జి.శ్రీనివాసులు, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పి.పద్మశ్రీ, సందిరెడ్డి శ్రీనివాసులు, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి అజేష్ యాదవ్, మై భారత్ కమిటీ మెంబర్ అశోక్ రెడ్డి, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బి.జీవన్ కుమార్, జయమారుతి, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సుంకర రమేష్, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్ నాయక్, పి.గోపి, కృతిక, షర్మిల, మల్లేశ్వరి మరియు అధ్యాపకులు, విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## కొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాల్లో ఏవైనా సూచనలు ఉంటే తెలియచేయండి : జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి



కర్నూలు,పెన్ పవర్ అక్టోబర్ 31:– కొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాల్లో ఏవైనా సూచనలు ఉంటే తెలియచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్లైజేషన్ ఆఫ్ పోలింగ్ కేంద్రాలలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏమైనా ఉంటే ప్రతిపాదనలు పంపాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు ఇదివరకే వచ్చాయన్నారు. 1200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను హేతుబద్ధీకరించాలన్న ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో కొత్తగా 240 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 2203 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయన్నారు.. క్రొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటుకి సంబంధించి ఏవైనా సూచనలు ఉంటే తెలియచేయాలని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ , బహుజన సమాజ్ వాదీ పార్టీ తరపున డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, బిజెపి పార్టీ తరపున పి.టి.సాయి ప్రదీప్, నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున బజారన్న, తెలుగుదేశం పార్టీ తరఫున ఎల్.వి. ప్రసాద్, మదన్ మోహన్, నాగేశ్వర రెడ్డి, రామకృష్ణ, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున పుల్లారెడ్డి, జనసేన పార్టీ తరఫున తల్లా మంజునాథ్ ( డైరెక్టర్ , వాల్మీకి కార్పొరేషన్) , ఎన్నికల విభాగం సూపరిడెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## 90 శాతం సబ్సిడీ లేదా ఉచితంగా విత్తనాలు ఇవ్వాలి

### – జిల్లా రైతు అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి



**కమలాపురం పెన్ పవర్ అక్టోబర్ 31 :** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాటు మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో సాగుచేసిన మినుము, పెసర వంటి పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని రైతులు తిరిగి సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని 90 శాతం సబ్సిడీతో లేదా ఉచితంగా విత్తనాలను పంపిణీ చేయాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి కోరారు. పంటల బీమా గత 90 రోజుల నుంచి స్పష్టత లేదని, వరికి గిట్టుబాటు ధరతో 27వ తేదీ నుంచి కొనుగోలు చేస్తామన్నారని ఇంతవరకు రైతుల పేర్లు కూడా నమోదు చేయలేదన్నారు. బోర్ల కింద ఇప్పటికే 80 శాతం నూర్పిడిలు పూర్తయ్యి కూటికి నీళ్లకు అమ్ముకున్నారన్నారు. 50 రోజులు అవుతున్నా ఉల్లి రైతుల గోడు పట్టించుకునే నాథుడే లేడన్నారు. తుఫాన్ ప్రభావంతో చామంతి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ధరలు కూడా పతనయ్యాయని ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు.



# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం,పెన్ పవర్ అక్టోబర్ 31** : సమాజంలోని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు సామాజిక బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీకాన్ఫరెన్స్ హాల్ లో ఆంధ్రప్రదేశ్రాష్ట్రకాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డా. కృష్ణయ్య (రిటైర్డ్ ఐఏఎస్ అధికారి) తో కలిసి సర్కులర్ ఎకనామి మరియు వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 20 25–2030 పై సిమెంటు ప్లాంట్లు స్టీల్ పరిశ్రమలు టైర్ పైరోలిసిస్ యూనిట్లో ప్లాస్టిక్ వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్ ప్రతినిధులతో ప్రత్యేకసమావేశంనిర్వహించారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్ లు వివిధ ప్రాంతాల నుండి పలువురు పరిశ్రమల యజమాన్య ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి శాఖ,డి ఆర్ డి ఏ, పరిశ్రమల శాఖ,మెప్మా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక వాడలనురీసైక్లింగ్ చేయడానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. భావితరాలకు పచ్చని వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్నికొనసాగించాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కూడావాతావరణ కాలుష్యం యొక్కప్రాధాన్యత గురించి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. సమాజంలో కాలుష్య నియంత్రణకు ప్రజలు చైతన్యవంతులు కావలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలుతీసుకున్నట్లుతెలిపారు. స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. చెత్త వ్యవసాయ, రబ్బరు, ఔషధవ్యర్థాలవలనపర్యావరణ కాలుష్యానికి ప్రధానంగా ఆటంకాలు ఎదురవుతున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గ్రైనేట్ వ్యర్థాలను రీసైకిల్ చేసి విలువ ఆధారిత ఆదాయ వనరులుగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో ఉత్పత్తి చేసే మొత్తం ఘన వ్యర్థాలను సిమెంట్ బట్టీ లలోని వ్యర్థాలను కోప్రాసెసింగ్ ద్వారా రీసైకిల్ చేయడమే ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ విధానం అమలు కోసం రాష్ట్ర మరియు జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలోఏర్పాటుఅవుతున్నట్లు తెలిపారు. అనంతపురం పట్టణంలో ప్లాస్టిక్ రహిత విభాగాలను చేర్చడంమరియు జిల్లాలో ఒకేసారి వాడి పడేసిన ప్లాస్టిక్ నిషేధాన్నిపటిష్టంగా అమలు చేయాలన్నారు. తాడిపత్రి ప్రాంతంలో ఉన్న గ్రానైట్, స్లాబ్ కటింగ్ మరియు పాలిషింగ్ వ్యర్థాలను రసాయన లక్షణాలను విశ్లేషించిన తర్వాత సిమెంట్ ప్లాంట్లలోముడిపదార్థంగా ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రాష్ట్రకాలుష్యనియంత్రణమండలి చైర్మన్ కృష్ణయ్య మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో దూరదృష్టితో తెచ్చిన ఈ పర్యావరణ పరిరక్షణ విధానం ద్వారా భవిష్యత్తు రోజుల్లో ఎంతో మేలు జరగనున్నదని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా సర్కులర్ ఎకనామి వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ ని క్రమపద్ధతిలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కూడా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. డిఆర్డిఏ ఉద్యానవన శాఖ స్వచ్ఛంద సంస్థల మద్దతుతో వ్యర్థాల నిర్వహణలో ఉపాధి కల్పన కోసం పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పరిశ్రమల శాఖ ద్వారారూపొందించినకార్యాచరణ ప్రణాళికలు పర్యావరణ పరిరక్షణ ప్రక్రియలో ప్రధాన భూమికవహిస్తున్నట్లుకాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ తెలిపారు.

ఉపాధి కల్పన వ్యర్థాల నిర్వహణ రీసైక్లింగ్ కోసం స్వచ్ఛంద సంస్థలు సహకారాలుఅందించాలన్నారు. మంత్రులు, చైర్మన్లు, పరిశ్రమల శాఖ అధికారులు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి కమిటీలలో సభ్యులుగా ఉంటారని అలాగే పెట్టుబడిఅవకాశాలను గుర్తించడానికి సిఎస్ఆర్, పి 4 .0 సూత్రాల ఫ్రేమ్ వర్క్ లను అమలు చేయడానికి సమన్వయంజరుగుతోందని తెలిపారు. దేశంలో సర్కులర్ ఎకనామిక్ కాన్సెప్ట్ ను తీసుకొచ్చిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కావడం విశేషం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 149 ప్రకారంవ్యర్థాలపునర్వినియోగం అమలయ్యే విధంగా ప్రభుత్వంచర్యలుతీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం సింగల్ యూస్డ్ ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కు పాదంమోపాలనిసూచించారు. ఈ సందర్భంగా ప్రజల్లో అవగాహనకల్పించేందుకురూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకుముందు మినీ కాన్ఫరెన్స్ హాల్ వివిధ పరిశ్రమల యాజమాన్యాలతో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి కిషోర్ రెడ్డి, ఏఈ కృష్ణారెడ్డి, డిఆర్డిఏ పిడి శైలజ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టం కంటే తెలివితో పనులు సులభంగా చేయవచ్చని తెలిపే నీతి కథ..



**కడప పెన్ పవర్ అక్టోబర్ 31 :** ఈ భూమి మీద ఎంతోమంది మనుషులు ఉన్నారు. కానీ కొందరు మాత్రమే విజేతగా నిలుస్తున్నారు. మిగతావారు వారికి చప్పట్లు కొడుతున్నారు. అయితే చప్పట్లు కొట్టే వాళ్ళలో కొందరు అనుకుంటారు. అసలు తామెందుకు విజేతలు కాలేదు అని.. అంతేకాకుండా ఇద్దరు స్నేహితులే ఉంటే వారిలో ఒకరు మాత్రమే ఉన్నత స్థాయిలోకి వెళ్తారు. మరొకరు ఎంతో కష్టపడినా కూడా ఆ స్థాయికి వెళ్లరు. అందుకు ఇద్దరి మనస్తత్వాల్లో ఉన్న ఆలోచనల్లో తేడా మాత్రమే. ఆ తేడా వలన ఒకరు ఎప్పటికీ కష్టపడుతూనే ఉంటారు.. మరొకరు మాత్రం తన తెలివితో పనులను సులభంగా చేస్తూ ముందుకు వెళ్లి విజేతగా నిలుస్తారు. మరి కష్టపడిన దానికంటే తెలివితో విజేతలుగా నిలిచే అవకాశం ఉంటుందా? అందుకు ఉదాహరణే ఈ నీతి కథ. ఒక అడవిలో రాముడు, భీముడు అనే ఇద్దరు స్నేహితులు ఉండేవారు. మీరు ఇద్దరూ కట్టలు కొట్టి దొంగలను తరలించే పనుల్లోకి వెళ్లారు. రాము ఒకరోజు కష్టపడి 5 చెట్లను కొట్టి దుంగలను నదిని దాటించేవాడు. కానీ భీముడు మాత్రం పనికి ఆలస్యంగా వచ్చేవాడు. కానీ రాముతో పాటు సమానంగా 5 దుంగలు కొట్టి తరలించేవాడు. కానీ సాయంత్రం భీముడు కంటే రాముడు ఎక్కువగా అలసిపోయేవాడు. ఒకరోజు తీవ్రంగా అలసిపోయిన తీరును చూసి వారి యజమాని ఇలా చెప్పాడు. మీరు ఇద్దరూ కలిసి పనిచేసే సమయంలో నన్ను పిలవండి ఎవరు ఎలా చేస్తారో చూస్తా.. అని అంటాడు. మరుసటి రోజు ఎప్పటిలాగే రాముడు 5 చెట్లను కొట్టి వాటి దుంగలను తరలిస్తాడు. అయితే రాముడు మాత్రం ఒక్కొక్క దుంగను నెత్తిపై మోసుకెళ్లి నదిని దాటిస్తాడు. ఆ నది వరకు తీసుకురావడానికి నెత్తిపై మోసుకొని వస్తాడు. అయితే భీముడు మాత్రం రెండు లేదా మూడు దొంగల కింద రోల్స్ లా ఉండే కట్టలను కడతాడు. ఆ తర్వాత ఆ దుంగలను రోల్స్ పై మెల్లమెల్లగా నెట్టుకుంటూ వస్తాడు. ఇలా ఒకేసారి మూడు.. మరోసారి రెండు దుంగలను తరలిస్తాడు. దీంతో భీముడికి పెద్దగా కష్టం అనిపించదు. ఇది చూసిన యజమాని రాముడు కష్టపడి చేస్తున్నాడు. కానీ భీముడు మాత్రం తన తెలివితో కష్టాన్ని తగ్గించి పనిని సులభంగా చేస్తున్నాడు అని చెబుతాడు. ఇలా ప్రతి ఒక్కరు కూడా తమ జీవితంలో ఒకే రకంగా కష్టపడకుండా ఎప్పటికప్పుడు కాలానికి అనుగుణంగా అప్డేట్ అవుతూ ఉండాలి. ప్రస్తుత ఉన్న పరిస్థితులను అర్థం చేసుకొని వాటికి అనుగుణంగా పనులు చేయడం వల్ల కష్టం అనిపించదు. అంతేకాకుండా ఇతరులు చేసే పనిని ఫాలో కాకుండా సొంతంగా ఆలోచించే తెలివిని ఉపయోగించుకోవాలి. అప్పుడే ఎంతటి కష్టం పని అయినా సులభంగా చేయగలుగుతారు.


**మానస సరోవరం**

# పశుసంవర్ధక శాఖలో ఆయన చేసిన సేవలు ప్రశంసనీయం






**కర్నూలు, పెన్ పవర్ అక్టోబర్ 31 :** పశుసంవర్ధక శాఖలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి చేసిన సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పదవీ విరమణ సందర్భంగా జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో అధికారిగా ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని, రైతులకు మరియు పాల ఉత్పత్తిదారులకు సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తూ వ్యవసాయ అనుబంధ రంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు..ఆయన భవిష్యత్ జీవితంలో ఆరోగ్యం, ఆనందం చేకూరాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సెట్కూర్ సి ఈ ఓ వేణుగోపాల్, డి సి హెచ్ ఎస్ జాఫ్రుల్లా, డి ఈ ఓ శామ్యూల్ పాల్, డి ఆర్ డి ఏ పిడి రమణ రెడ్డి తదితరులు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి పి ఓ భారతి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డి పి ఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించిన బాధితులకు న్యాయం చేస్తాం

## – జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల,పెన్ పవర్ అక్టోబర్ 31 :** దొర్నిపాడు మండలంలో "హెల్త్ అండ్ వెల్త్ ఫైనాన్స్ సొల్యూషన్" పేరుతో పనిచేసిన సంస్థ ఉద్యోగాల పేరుతో ప్రజలను మోసం చేసిన ఘటనపై బాధితులకు న్యాయం చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ హాల్ లో, హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించిన బాధితులతో కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, "హెల్త్ అండ్ వెల్త్" అనే సంస్థ "వర్క్ ఫ్రమ్ హోమ్" పేరుతో ఉద్యోగాలివ్వాలన్న నెపంతో సుమారు 850 మంది బాధితుల నుండి ఒక్కొక్కరి వద్ద 3.6 లక్షల రూపాయలు వసూలు చేసిందని తెలిపారు. ఒక్కొక్కరు నెలకు అరగంట పని చేస్తే రూ.40 వేల జీతం ఇస్తామని చెప్పి చాలామందిని నమ్మబలికారని చెప్పారు. దీంతో బాధితులు ఇంట్లోని బంగారం, ఇళ్లు, ఆస్తులను తాకట్టు పెట్టి ఆ సంస్థ నిర్వాహకులకు డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. ఈనెల జీతాలు ఇవ్వకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారని వివరించారు. బాధితులు ఇప్పటివరకు సంస్థ నుండి ఎటువంటి అగ్రిమెంట్ లేదా లిఖిత పూర్వక ఒప్పందం తీసుకోలేదని.... వారు అందించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని పోలీసులు డాక్యుమెంటేషన్, దర్యాప్తు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాధితులు జిల్లా యంత్రాంగానికి సహకరిస్తే త్వరితగతిన న్యాయం చేస్తామన్నారు. అలాగే, పోలీస్ శాఖ ఇప్పటికే హెల్త్ అండ్ వెల్త్ సంస్థ బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలను స్వాధీనం చేసుకునే ప్రక్రియలో ఉందని, వీటి ద్వారా డబ్బు ప్రవాహంపై లోతైన విచారణ జరపనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ పూర్తవ్వడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పడుతుందని, ఆ తర్వాత కోర్టు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేస్తామన్నారు. బాధితులు ఎటువంటి ధర్నాలు, గందరగోళాలు చేయకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలి" అని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ, హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించి మోసపోయిన బాధితుల ఫిర్యాదుల ఆధారంగా ఈనెల 14వ తేదీన అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు అయిన అనంతరం చట్టపరమైన అన్ని ప్రక్రియలు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత వివరాలు, సాక్ష్యాలు, బ్యాంక్ రసీదులు వంటి సమాచారాన్ని పోలీసు శాఖకు అందిస్తే, విచారణ మరింత సులభతరం అవుతుందన్నారు. పోలీస్ శాఖ ఇప్పటికే సంస్థ నిర్వాహకుల బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలను గుర్తించే ప్రక్రియలో ఉందని తెలిపారు. అవసరమైన ఆధారాలు సేకరించిన తర్వాత, ఆస్తులను సీజ్ చేసి కోర్టుకు అప్పగించడం, తద్వారా బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం," అని ఎస్పీ స్పష్టం చేశారు. కేసు చట్టపరమైన దశల్లోకి వెళ్ళిన తర్వాత మొత్తం ప్రక్రియ పూర్తవ్వడానికి రెండు నుండి మూడు నెలల సమయం పట్టవచ్చని తెలిపారు. బాధితులు ఎటువంటి ఆందోళన గానీ, అశాంతి గానీ చెందకుండా పోలీస్ యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తే, తప్పకుండా త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించిన బాధితులకు న్యాయం చేస్తాం : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల,పెన్ పవర్ అక్టోబర్ 31 :** దొర్నిపాడు మండలంలో "హెల్త్ అండ్ వెల్త్ ఫైనాన్స్ సొల్యూషన్" పేరుతో పనిచేసిన సంస్థ ఉద్యోగాల పేరుతో ప్రజలను మోసం చేసిన ఘటనపై బాధితులకు న్యాయం చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ హాల్ లో, హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించిన బాధితులతో కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, "హెల్త్ అండ్ వెల్త్" అనే సంస్థ "వర్క్ ఫ్రమ్ హోమ్" పేరుతో ఉద్యోగాలివ్వాలన్న నెపంతో సుమారు 850 మంది బాధితుల నుండి ఒక్కొక్కరి వద్ద 3.6 లక్షల రూపాయలు వసూలు చేసిందని తెలిపారు. ఒక్కొక్కరు నెలకు అరగంట పని చేస్తే రూ.40 వేల జీతం ఇస్తామని చెప్పి చాలామందిని నమ్మబలికారని చెప్పారు. దీంతో బాధితులు ఇంట్లోని బంగారం, ఇళ్లు, ఆస్తులను తాకట్టు పెట్టి ఆ సంస్థ నిర్వాహకులకు డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. ఈనెల జీతాలు ఇవ్వకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారని వివరించారు. బాధితులు ఇప్పటివరకు సంస్థ నుండి ఎటువంటి అగ్రిమెంట్ లేదా లిఖిత పూర్వక ఒప్పందం తీసుకోలేదని.... వారు అందించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని పోలీసులు డాక్యుమెంటేషన్, దర్యాప్తు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాధితులు జిల్లా యంత్రాంగానికి సహకరిస్తే త్వరితగతిన న్యాయం చేస్తామన్నారు. అలాగే, పోలీస్ శాఖ ఇప్పటికే హెల్త్ అండ్ వెల్త్ సంస్థ బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలను స్వాధీనం చేసుకునే ప్రక్రియలో ఉందని, వీటి ద్వారా డబ్బు ప్రవాహంపై లోతైన విచారణ జరపనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ పూర్తవ్వడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పడుతుందని, ఆ తర్వాత కోర్టు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేస్తామన్నారు. బాధితులు ఎటువంటి ధర్నాలు, గందరగోళాలు చేయకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలి" అని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ, హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించి మోసపోయిన బాధితుల ఫిర్యాదుల ఆధారంగా ఈనెల 14వ తేదీన అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు అయిన అనంతరం చట్టపరమైన అన్ని ప్రక్రియలు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత వివరాలు, సాక్ష్యాలు, బ్యాంక్ రసీదులు వంటి సమాచారాన్ని పోలీసు శాఖకు అందిస్తే, విచారణ మరింత సులభతరం అవుతుందన్నారు. పోలీస్ శాఖ ఇప్పటికే సంస్థ నిర్వాహకుల బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలను గుర్తించే ప్రక్రియలో ఉందని తెలిపారు. అవసరమైన ఆధారాలు సేకరించిన తర్వాత, ఆస్తులను సీజ్ చేసి కోర్టుకు అప్పగించడం, తద్వారా బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం," అని ఎస్పీ స్పష్టం చేశారు. కేసు చట్టపరమైన దశల్లోకి వెళ్ళిన తర్వాత మొత్తం ప్రక్రియ పూర్తవ్వడానికి రెండు నుండి మూడు నెలల సమయం పట్టవచ్చని తెలిపారు. బాధితులు ఎటువంటి ఆందోళన గానీ, అశాంతి గానీ చెందకుండా పోలీస్ యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తే, తప్పకుండా త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారి విగ్రహం వద్ద శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రతిష్టా కుంభాభిషేకానికి శాస్త్రోక్తంగా అంకురార్పణ




**తిరుమల పెన్ పవర్ అక్టోబర్ 31 :** అన్నమయ్య జిల్లా రాజంపేట సమీపంలోని శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారి (108 అడుగుల) విగ్రహం వద్ద శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రతిష్టా కుంభాభిషేక మహోత్సవానికి టిటిడి ఆధ్వర్యం లో శుక్రవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు. అంకురార్పణంలో భాగంగా విశ్వక్సేన ఆరాధనం, యాగ సంకల్పం, భగవత్పుణ్యాహం,రక్షాబంధనం, వాస్తుహోమం, పర్యగ్నికరణము, పంచగవ్యప్రోక్షణం, మృత్యుంగ్రహణం, ధ్వజ కుంభారాధనములు, అఖండ దీపస్థాపనము, యాగమంటపబలి, మంగళహారతిలను ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ రోజు నుండి నవంబర్ 03వ తేదీ వరకు పలు వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి. నవంబర్ 01వ తేదీన మహాకుంభ స్థాపన, జలాధివాసం, నవంబర్ 02వ తేదీన మూర్తి హోమం, స్నపన తిరుమంజనం, శయ్యాధివాసం చేపడుతారు. నవంబర్ 03వ తేదీన ఉదయం 04 గం.టల నుండి 05 గం.ల లోపు విగ్రహ ప్రతిష్ట, అష్టబంధన సమర్పణం, ఉదయం 09 గం.లకు మహా పూర్ణాహుతి, తదుపరి మహాకుంభాప్రోక్షణ, ప్రాణ ప్రతిష్టాన్యాసములు, ప్రథమ కాలారాధనం జరుగనుంది. సాయంత్రం 06 గం.లకు శ్రీనివాస కల్యాణం వేడుకగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ధ్యానమందిరం (108 అడుగుల విగ్రహం) వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవోలు శ్రీ ఎ. శివప్రసాద్, శ్రీమతి ఏ. ప్రశాంతి, ఏఈవో శ్రీ బాలరాజు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ బాలాజీ, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఘనంగా ఆయుధపూజ

తిరుమల పెన్ పవర్ అక్టోబర్ 31 : తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌లో శుక్రవారం ఆయుధ పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ పాల్గొన్నారు. ముందుగా వేద మంత్రోచ్చారణ మధ్య శ్రీ పద్మావతి, శ్రీ వేంకటేశ్వరుని చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాల తయారీకి వినియోగించే యంత్రాలు, పాత్రలకు పూజలు చేశారు. అనంతరం అన్నదానం సిబ్బందిని ఈవో సన్మానించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో 1985లో నిత్యాన్నదాన పథకం ప్రారంభించగా 1994లో శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుగా మార్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ట్రస్టులో రూ.2300 కోట్లు నిధులు ఉన్నాయని తెలిపారు. గత ఆరు నెలల్లో రూ.180 కోట్లు విరాళం అందించారని చెప్పారు. తిరుమలకు విచ్చేసే భక్తులందరికీ నాణ్యమైన అన్న ప్రసాదాలను అందిస్తున్నామన్నారు. ఇందుకు కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు.

# సాయినాథ్ శర్మకు ఘన స్వాగతం.. సన్మానం... భాగ్యమ్మ



**చెన్నూరు పెన్ పవర్ అక్టోబర్ 31 :** సాయినాథ్ శర్మకుశుభాకాంక్షలు చెన్నూరు మండలం ,బలిసింగపల్లె గ్రామపంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,స్టేట్ మహిళ విభాగం స్టేట్ సెక్రెటరీ భాగ్యమ్మ శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (%ూజుజ%) సభ్యుడిగా నియమితులైన సందర్భంగా కాశీభట్ల సాయినాథ్ శర్మ కు వాసులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సాయినాథ్ శర్మ భవిష్యత్తులో పార్టీ బలపర్చడంలో కీలకపాత్ర పోషిస్తారని, ప్రజలకు మరింత చేరువవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. సాయినాథ్ శర్మను సన్మానించి, ప్రజా సేవలో మరింత విజయాలు సాధించాలని నాయకులు ఆకాంక్షించారు.

# ఉక్కు మహిళ ఇందిరమ్మ, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాలు ఆదర్శం, స్ఫూర్తిదాయకం

## – డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి




**వేంపల్లి పెన్ పవర్ అక్టోబర్ 31 :** భారత మాజీ ప్రధాని, భారతరత్న, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ 41వ వర్ధంతిని ,భారత మాజీ ఉప ప్రధాని, భారతరత్న ,ఉక్కుమనిషి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వేంపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు ,ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలుగా ఏడు సంవత్సరాలు సేవ చేసి దేశంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు, విస్తరణకు కృషి చేశారన్నారు. 16 సంవత్సరాలు దేశ ప్రధానిగా ఎనలేని సేవ చేశారన్నారు. ఇందిరమ్మ గొప్ప పరిపాలన ద. బ్యాంకుల జాతీయా కరణ, రాజభరణాల రద్దు ,20 సూత్రాల కార్యక్రమం అమలు, గరీబి హఠావో, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు ,డ్వాక్రా సంఘాల ఏర్పాటు ,హరిత విప్లవం ,బంగ్లాదేశ్ విముక్తి ఇవన్నీ ఇందిరమ్మ పరిపాలన దక్షతకు గీటురాళ్లు. బంగ్లాదేశ్ విముక్తి సందర్భంగా ఇందిరమ్మను అపర దుర్గామాతగా బిజెపి అగ్ర నాయకులు వాజ్ పాయ్ అభివర్ణించారు.

దేశ సమైక్యత ,సమగ్రత ,సార్వభౌమత్వం కోసం ఆత్మబలిదానం చేసిన అమరజీవి ,త్యాగశీలి, దేశభక్తురాలని తులసి రెడ్డి కొనియాడారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్.

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షునిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ,విస్తరణ కోసం ఎనలేని కృషి చేశారు.

హైదరాబాద్ ,జునాగడ్ తదితర 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి విశాల భారతావని ఆవిర్భావానికి పునాది వేసిన కార్య దక్షుడు,కార్యశీలుడు, రాజనీతిజ్ఞుడు, దార్శనికుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని తులసి రెడ్డి ప్రస్తుతించారు.

ఇరువురి జీవితాలు ప్రతి కాంగ్రెస్ వాదికి ,ప్రతి భారతీయునికి ఆదర్శం ,అనుసరణీయం, మార్గదర్శకం ,స్ఫూర్తిదాయకం అన్నారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి ,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు , ఉత్తన్న,ఐచర్ రమణ ,చిన్నకోట్ల నాగరాజు, చిలేకంపల్లి సుబ్బారెడ్డి ,బ్యాంక్ శ్రీనివాసులు ,రవి, బుల్లెట్ రాజా, బద్రీనాథ్ ,రాఘవయ్య ,చెన్నకేశవ ,బీసీ ఫ్రంట్ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు గూడూరు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రరత్న భవన్‌లో ఇందిరా గాంధీ వర్ధంతి మరియు శ్రీ సర్దార్ వల్లభాభాయి పటేల్ జయంతి



విజయవాడ పెన్ పవర్ అక్టోబర్ 31 : భారత దేశ మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ గారి వర్ధంతి మరియు భారత దేశాన్ని ఏకం చేయడం కోసం హైదరాబాద్ వంటి సంస్థానాలను దేశంలో అంతర్భాగం చేసిన శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్న భవన్ నందు కాంగ్రెస్ నాయకులు వారి చిత్రపటాలకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళి అర్పించిన వారిలో శ్రీ వి.గురునాధం, శ్రీ కొలనుకొండ శివాజీ, శ్రీ మీసాల రాజేశ్వర రావు, శ్రీ అన్సారీ, శ్రీ షేక్ బాజీ, శ్రీ గోపీకృష్ణ, శ్రీ బుగ్గ రమణ, శ్రీ నేలపాటి సుభాష్, శ్రీ అల్లం రాజేష్, శ్రీమతి పూర్ణిమ తదితరులు ఉన్నారు.

